తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 134 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శనివారం 14 -12-2024 వెల: 5/రూ -



## విద్యారంగంలో సంస్కరణలు తప్పవు

ఇప్పుడు అమలు చేయకపోతే విద్యావ్యవస్థ మనుగడకే ప్రమాదం

ఉపాధ్యాయ సంఘాలతో భేటీలో లోకేశ్

2లో



## ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌కు త్వరలో నోటీసులు!

రంగం సిద్ధం చేస్తున్న ఏసీబీ

హైదరాబాద్: ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.46 కోట్లు బదలాయించారన్న కేసు దర్యాప్తులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు త్వరలో నోటీసులు జారీ చేయనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.



# అల్లు అర్జున్ అరెస్టు

హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా రాత్రంతా చంచల్‌గూడ జైల్లోనే..

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు.. అరెస్టు నుంచి అర్ధరాత్రి దాకా ఉత్కంఠ

- శుక్రవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు
- చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో గంటన్నరపాటు విచారణ
- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు.. నాంపల్లి కోర్టుకు తరలింపు
- 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మధ్యంతర బెయిల్ ఇచ్చిన హైకోర్టు
- తీర్పు కాపీ అందకపోవడంతో రాత్రి జైల్లోనే..
- మంజీరా బ్యారక్‌కు తరలింపు.. రిమాండ్ ఖైదీ నంబర్ 7697 కేటాయింపు
- నేటి ఉదయం విడుదల కానున్న అల్లు అర్జున్

2లో

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఈ నెల 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. అక్కడి నుంచి చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు, గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు, నాంపల్లి హైకోర్టులో వాదనలు, రిమాండ్ విధింపు, చంచల్‌గూడ జైలుకు తరలింపు అంతా నాటకీయ పరిణామాల మధ్య జరిగిపోయాయి.



ఇదే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యం.. పీ4 విధానంతో పేదరికాన్ని నిర్మూలిస్తాం

# పేదరికం లేని సమాజం

- విజన్‌తెలుగు జాతిని ఉన్నత స్థానంలో నిలపడమే లక్ష్యం
- ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదుగుతోన్న భారత్
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ముఖ్యమంత్రి చంద్రబాబు రావతి: పేదరికం లేని సమాజం రూపకల్పనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించినట్లు సీఎం నారా చంద్రబాబునాయుడు చెప్పారు. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య ఉత్సవాలు జరపుకుంటామని, ఆ నాటికి భారతదేశం అగ్రదేశంగా మారాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ - 2047ను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని, ఇందులో భాగంగా రాష్ట్రంలో కూడా స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో జరిగిన సభలో

2లో

# సినీ నటులు సైనికులా?

## ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులో యుద్ధం చేసి వచ్చారా?

- అల్లు అర్జున్ అరెస్టుపై సీఎం రేవంత్ వ్యాఖ్య
- సినిమా తీశారు.. డబ్బులు సంపాదించుకున్నారు
- ఒక వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే ఎందుకింత చర్చ?
- మృతురాలి కుటుంబం గురించి ఎవరూ మాట్లాడరెందుకు?
- అల్లు అర్జున్ అరెస్టు విషయంలో నా ప్రమేయం ఏమీలేదు
- ఆయన మామ చిరంజీవి, పిల్లనిచ్చిన మామ కూడా కాంగ్రెస్‌వాళ్లే
- నేనే స్టార్‌ను.. నాకే ఫ్యాన్స్ ఉంటారు.. నేనెవరికీ ఫ్యాన్ కాదు

2లో



న్యూఢిల్లీ: సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు నేపథ్యంలో వస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. సినీ నటులు ఏమైనా ఇండియా%-%పాకిస్తాన్ సరిహద్దులో యుద్ధం చేసి మన దేశాన్ని గెలిపించి వచ్చారా? అని అల్లు అర్జున్‌ను ఉద్దేశించి పరోక్షంగా ప్రశ్నించారు. సినిమా తీశారు.. డబ్బులు సంపాదించుకున్నారు.. హాయిగా ఇంటికి వెళ్లిపోయారు అని వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదు!

- ఇది ప్రధాని మోదీకి ఇంకా అర్థం కానట్లుంది.. స్వేచ్ఛ, న్యాయానికి రాజ్యాంగమే రక్షా కవచం
- దాన్ని బద్దలు కొట్టడానికి బీజేపీ చేయని ప్రయత్నం లేదు
- రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక
- రాజ్యాంగాన్ని హైజాక్ చేయడానికి కాంగ్రెస్ యత్నం: రాజ్‌నాథ్‌సింగ్

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం అంటే 'సంఘ్' రూపొందించిన నియమాలు, విధానాల పుస్తకం కాదన్న విషయం ప్రధాని



2లో



# జస్టిస్ చంద్రచూడ్‌పై మొయిత్రా విమర్శలు

లోక్‌సభలో తీవ్ర కలకలం

జడ్జి మృతి ప్రస్తావనపై రగడ చర్యలు తప్పవన్న రిజిజు



# కాంట్రాక్టు ఏఎన్ఎంలను తొలగించం

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ

ప్రస్తుత ఏఎన్ఎం నోటిఫికేషన్‌కు మరో 323 పోస్టులు

29న ఏఎన్ఎం రాత పరీక్ష యథావిధిగా జరుగుతుందని వెల్లడి

# అల్లు అర్జున్ అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: హైకోర్టులో క్వాష్ పిటిషన్, బెయిల్ పిటిషన్లపై వాదనలు, సాయంత్రమే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసినా.. రాత్రి వరకు కాపీ అందకపోవడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.అదే సమయంలో అల్లు అర్జున్‌ను తరలించిన ప్రతిచోటా భారీగా పోటెత్తిన అభిమానులు, ప్రముఖుల రాకతో దాదాపు 12 గంటల పాటు హైడ్రామా కొనసాగింది. చివరికి అల్లు అర్జున్ శుక్రవారం రాత్రి జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఆయనను శనివారం ఉదయం విడుదల చేయనున్నట్టు జైలు సూపరింటెండెంట్ ప్రకటించారు.

**బెడ్రూమ్ వరకు వెళ్లి అరెస్టు..**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి చిక్కడపల్లి ఠాణాలో నమోదైన కేసులో పోలీసులు ఠాణాలో నమోదైన కేసులో పోలీసులు ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేశారు. శుక్రవారం అల్లు అర్జున్‌ను అరెస్టు చేయాలని నిర్ణయించారు. ఉదయం నుంచీ తగిన ఏర్పాట్లు చేసుకున్న టాస్క్‌ఫోర్స్, చిక్కడపల్లి పోలీసులు 11 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. ఆ సమయంలో అర్జున్ తండ్రి అల్లు అరవింద్, భార్య స్నేహారెడ్డి ఇంట్లోనే ఉన్నారు. వారిద్దరూ బయటికి వెళ్లేవరకు సమీపంలోనే వేచి ఉన్న పోలీసులు.. ఆ తర్వాత ఇంట్లోకి ప్రవేశించారుఆ సమయంలో అల్లు అర్జున్ షార్ట్స్, టీ%-%షర్ట్ ధరించి.. ఇంట్లోని స్విమ్మింగ్ పూల్ సమీపంలో కూర్చుని ఫోన్ మాట్లాడుతున్నారు. ఆయన వద్దకు చేరుకున్న పోలీసులు.. సంధ్య థియేటర్ కేసులో అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించారు. 'సరే మీ పని మీరు చేసుకోండి' అంటూ పోలీసులకు సహకరించిన అల్లు అర్జున్.. బట్టలు మార్చుకోవడం కోసం రెండు నిమిషాలు సమయం కోరారు. దీనికి అనుమతించిన పోలీసులు.. ఆయన వెంటే బెడ్రూమ్ వరకు వెళ్లారు. ఈలోపు విషయం తెలుసుకున్న అరవింద్, స్నేహారెడ్డి, అర్జున్ సోదరుడు శిరీష్ ఇంటికి చేరుకున్నారు.

**అరెస్టు చేసినా ఫర్వాలేదు.. కాఫీ తాగండి!**

పోలీసులు అల్లు అర్జున్‌ను ఆయన ఇంటి మొదటి అంతస్తులో ఉన్న బెడ్రూమ్ నుంచి కింద ఉన్న హాల్‌లోకి తీసుకువచ్చారు. ఆ సమయంలో అక్కడున్న తండ్రి అల్లు అరవింద్ కాసింత ఆందోళన చెందారు. అర్జున్‌ను హత్తుకుని 'అరెస్టు చేస్తున్నారు.. చెయ్యనీ.. నువ్వేమీ కంగారు పడకు' అంటూ ధైర్యం చెప్పారు. తర్వాత అల్లు అర్జున్, పోలీసులు ఇంటి బయట పోర్టికో వద్దకు వచ్చారు. అప్పటికే అక్కడ పోలీసు వాహనాలను సిద్ధం చేశారు. అల్లు అర్జున్ కాఫీ తాగడానికి ఆగారు. ఇంట్లో నుంచి తెచ్చిన కాఫీని తన సమీపంలో ఉన్న ఓ పోలీసు అధికారికి ఇవ్వబోయారు. అధికారి కాఫీ వద్దని చెప్పడంతో 'అది అదే (అరెస్టు చేసుకోండి).. ఇది ఇదే (కాఫీ తాగండి)' అని నవ్వుతూ పేర్కొన్నారు. కాఫీ తాగడం పూర్తయ్యాక పోలీసులను ఉద్దేశించి 'రెడీ సార్.. కాఫీ అయిపోయింది' అంటూ ముందుకు నడిచారు.

**బెడ్రూం వరకు రావడం సరికాదు..**

ఇంటి ముందు పోలీసు వాహనం ఎక్కే సమయంలో అల్లు అర్జున్ పోలీసుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. "బట్టలు మార్చుకోవడానికి వెళ్లి వస్తానని, ఒకరిని పంపాలని కోరితే ఇంత మంది పోలీసుల బెడ్రూమ్ వరకు వచ్చారు. నన్ను అరెస్టు చేయడంలో తప్పులేదు, తీసుకువెళ్లడం తప్పులేదు. కానీ రెండు నిమిషాలు టైమ్ ఇవ్వాలని కోరితే బెడ్రూమ్ వరకు వచ్చి ఇలా చేశారు. ఇది సరికాదు.." అని పేర్కొన్నారు. తర్వాత తన భార్యకు వీడ్కోలు చెప్పారు. అయితే అల్లు అర్జున్ పోలీసు వాహనం ఎక్కుతుండగా.. తానూ అదే వాహనంలో వస్తానంటూ అల్లు అరవింద్ బయలుదేరారు.అయితే తన తండ్రి పోలీసు వాహనంలో రాకూడదని భావించిన అర్జున్.. 'మీరు పోలీసు వాహనంలో ఉంటే మీడియాలో అలానే వస్తుంది. ఏ క్రెడిట్ వచ్చినా నా మీదనే ఉండాలి. గుడ్ అయినా, బ్యాడ్ అయినా.." అని ఆపేశారు. దీంతో పోలీసులు అల్లు అర్జున్‌ను తీసుకుని చిక్కడపల్లి ఠాణాకు బయలుదేరారు. అప్పటికే ఆ ప్రాంతమంతా అల్లు అర్జున్ అభిమానులతో నిండిపోయింది.

**ఠాణాలో గంటన్నర పాటు విచారణ..**

పోలీసులు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి ఠాణాలో దాదాపు గంటన్నర పాటు విచారించారు. ఠాణా వద్దకు అల్లు శిరీష్, అల్లు అరవింద్, అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, దిల్ రాజు సహా పలువురు సినీ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. పోలీసులు అల్లు అర్జున్‌తోపాటు శుక్రవారం ఉదయమే అదుపులోకి తీసుకున్న సంధ్య థియేటర్ పర్సనల్ మేనేజర్ జేబీ సంతోష్‌కుమార్‌ల అరెస్టు ప్రక్రియను పూర్తి చేసి, రిమాండ్ రిపోర్టులు తయారు చేశారు. ఇద్దరినీ వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. నేరుగా సూపరింటెండెంట్ రాజకుమారి చాంబర్‌కు తీసుకెళ్లి.. అప్పటికే సిద్ధంగా ఉంచి పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం వారిని నాంపల్లి కోర్టుకు తరలించారు. గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అరవింద్ వైద్య పరీక్షల సమయంలో కుమారుడి వెంటే ఉన్నారు. మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. గాంధీ ఆస్పత్రి చుట్టుపక్కల ప్రాంతాలు సైతం అభిమానులతో నిండిపోయాయి. ఆస్పత్రి సిబ్బంది అభ్యర్థన మేరకు వారితో అల్లు అర్జున్ ఫొటోలు దిగారు. మరోవైపు సినీ నటుడు చిరంజీవి, ఆయన భార్య సురేఖ, నాగబాబుతోపాటు పలువురు సినీ ప్రముఖులు అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు**

అల్లు అర్జున్, సంతోష్‌లను చిక్కడపల్లి పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. దాదాపు గంటన్నరకుపైగా ఇరుపక్షాల న్యాయవాదుల వాదోపవాదాలు జరిగాయి. చివరికి అల్లు అర్జున్, సంతోష్‌లకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు ఇరువురినీ చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు అదే సమయంలో హైకోర్టులో క్వాష్ పిటిషన్, బెయిల్ పిటిషన్లపై వాదనలు జరిగాయి.

# సినీ నటులు సైనికులా?

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తే ఇంత పెద్ద ఎత్తున ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సినిమా థియేటర్ వద్ద తొక్కిసలాటలో చనిపోయిన మహిళ కుటుంబం గురించి ఎవరూ ఎందుకు ప్రశ్నించటంలేదని నిలదీశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. శుక్రవారం ఎజెండా ఆజ్‌తక్ కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు. 'అల్లు అర్జున్ ఒక సినిమా నటుడు మాత్రమే. సినిమాకు డబ్బులు పెట్టారు.. డబ్బులు వసూలు చేసుకున్నారు'అని సీఎం అన్నారు. ఆయన అరెస్టు విషయంలో తన ప్రమేయం లేదని స్పష్టంచేశారు. పుష్ప సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో అల్లు అర్జున్ తన పేరును చెప్పకపోవటం వల్లనే అరెస్టు చేశారన్న విమర్శలను సీఎం తోసిపుచ్చారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం భారత పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ ఎందుకు అరెస్ట్ అయ్యారు? దేశంలో సామాన్య ప్రజల నుంచి ప్రధానమంత్రి వరకు అందరికీ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుంది. పుష్ప%-%2 బెనిఫిట్ షోకు మేమే అనుమతి ఇచ్చాం. కానీ, తొక్కిసలాట జరిగిన థియేటర్ వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు చేయని కారణంగానే ఆ ఘటన జరిగింది. తొక్కిసలాటలో ఒక మనిషి ప్రాణం పోయిన తర్వాత కూడా కేసు పెట్టకపోతే సినిమా నటుడికి ఏమైనా కొత్త రాజ్యాంగాన్ని తయారుచేశారా అని మీరే ప్రశ్నిస్తారు కదా? నేరం జరగడానికి కారణం ఎవరు అనేది మాత్రమే ప్రభుత్వం చూస్తుంది. సినిమా స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏమీ ఉండదు'అని స్పష్టంచేశారు. సినిమా థియేటర్ వద్ద అల్లు అర్జున్ హంగామా చేయటం వల్లనే తొక్కిసలాట జరిగిందని సీఎం అన్నారు. 'అల్లు అర్జున్ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేశారు. దాంతో జనం పెద్ద ఎత్తున ఎగబడ్డారు. కంట్రోల్ కాలేదు. ఆయనను ఈ కేసులో ఏ1గా కాకుండా ఏ11 గా చేర్చారు. అక్కడ మహిళ ప్రాణం పోయింది.. అందుకు ఎవరు బాధ్యులు? ఆమె కొడుకు ఇంకా కోమాలోనే ఉన్నాడు. కోమా నుంచి బయటికి వచ్చిన తర్వాత ఆ పిల్లవాడికి పోయిన తల్లిని తెచ్చివ్వగలరా?'అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'అల్లు అర్జున్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. నేను అతనికి తెలుసు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ మనీ. ఆయనకు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి నాకు బంధువు. ఈయన కూడా కాంగ్రెస్ నేతనే'అని పేర్కొన్నారు. కాగా తన ఫేవరెట్ హీరో కృష్ణ అని తెలిపారు. 'ఇప్పుడు నేనే ఒక స్టార్‌ను. నాకే ఫాన్స్ ఉంటారు'అని రేవంత్‌రెడ్డి చమత్కరించారు. బీజేపీ ఎప్పుడూ దేశం కోసం, రైతుల కోసం పనిచేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వాళ్లు ఇచ్చే నినాదాలకు, క్షేత్రస్థాయిలో చేసే పనికి చాలా తేడా ఉందని అన్నారు. ఈ తేడాను ప్రజలకు సవివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సుమారు 750 మంది రైతులు చనిపోతే.. ప్రధాని మోదీ ఒక్కసారైనా వారి గురించి తెలుసుకునేందుకు ప్రయత్నం చేశారా? అని ప్రశ్నించారు. బీజేపీ నిజ స్వరూపాన్ని ప్రజలకు చూపిస్తే.. వారే ఆ పార్టీని ఓడిస్తారని పేర్కొన్నారు. 11 ఏళ్లలో నరేంద్ర మోదీ ఒక్కసారి కాదు, మూడు సార్లు దేశ ప్రజలను మోసం చేశారని సీఎం విమర్శించారు. రాహుల్, రేవంత్ ట్యాక్స్ (ఆర్ఆర్ ట్యాక్స్) అని ఆరోపణలు చేస్తోన్న ప్రధాని నరేంద్ర మోదీ.. అందుకు ఒక్క ఆధారమైన చూపాలని సవాల్ విసిరారు. వచ్చే సంవత్సరం వైబ్రంట్ గుజరాత్‌కు కార్యక్రమానికి పోటీగా తెలంగాణ రైజింగ్ నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకొస్తామని ప్రకటించారు. అదానీ విషయంలో రాహుల్‌గాంధీ బాటలోనే తానూ ఉన్నానని తెలిపారు.

# పేదరికం లేని సమాజం

(మొదటి పేజీ తరువాయి)



ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం%-%మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి%-%ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాల్లో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వర్ణాంధ్ర, అన్ని దశల్లో సమగ్ర సాంకేతికత లక్ష్యంగా దీనిని ఆవిష్కరించామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువ రూ.16 లక్షల కోట్లుగా ఉందని, విజన్ %-% 2047 ద్వారా ఇది రూ. 2 కోట్ల కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. రూ. 2,49,000 (3 వేల డాలర్లు) కంటే తక్కువగా ఉన్న రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం 2047 నాటికి రూ.34,86,000 (42 వేల డాలర్లు)కు చేరుతుదన్నారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీ 4) విధానం ద్వారా నిరుపేదలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి జరుగుతుందన్నారు.విజన్ 2020 ద్వారా ప్రతి కుటుంబం నుంచి ఒక కంప్యూటర్ ఉద్యోగి వచ్చారని, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంగా విజన్%-%2047 రూపొందించామని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా పాలసీలు తెస్తున్నామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామన్నారు. పట్టిసీమ తరహాలో నదుల అనుసంధానం చేయడం వల్ల కరువు అనే మాట రాదని, రాష్ట్రంలో నీటి ఎద్దడి ఉండదని, దక్షిణ భారతంలోనే ఏపీ నంబర్ వన్ రాష్ట్రంగా మారుతుందని వివరించారు. అగ్రీ టెక్ విధానాలతో రైతులకు న్యాయం చేయాలని ఆలోచిస్తున్నుట్లు తెలిపారు. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతామని, అన్ని వాహనాలను ఈవీ వాహనాలుగా తయారు చేయాలని చూస్తున్నట్టు తెలిపారు.

**రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు**

రాబోయే రోజుల్లో రూ. 20 లక్షల కోట్ల నుంచి రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావాలనే ఉద్దేశంతో పని చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. 5 ఏళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలొచ్చేలా ఈ డాక్యుమెంట్ తయారు చేశామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో అధికార, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు పెడుతున్నామని తెలిపారు. వీటివల్ల 5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో వల్ల రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.50 లక్షల మందికి ఉపాధి లక్ష్యమని వివరించారు. విజన్ డాక్యుమెంట్‌పై 17 లక్షల మంది ఆన్‌లైన్లో అభిప్రాయాలు తెలిపారని చెప్పారు.ఇంకో రెండున్నర దశాబ్దాలు చంద్రబాబు నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. కులం, మతపరంగా విడిపోయే రోజులు పోయాయని, కూటమిలో ఏదైనా సమస్యలు ఉంటే చర్చించి పరిష్కరించుకుంటామని, అంతేకానీ విడిపోయే ప్రసక్తే లేదని అన్నారు. శుక్రవారం విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ %-% 2047 విడుదల సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రానికి రాజకీయ స్థిరత్వం అవసరమని చెప్పారు. తామంతా ఒకే మాటగా మీ (చంద్రబాబు) వెనుకే ఉంటామని హామీ ఇస్తున్నామన్నారు.

# ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌కు త్వరలో నోటీసులు!

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకోసం గవర్నర్ నుంచి అనుమతి లభించినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పటికే విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌పై కేసు నమోదుకు ప్రభుత్వం అనుమతివ్వడం తెలిసిందే. హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ%-%రేస్ కోసం విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ నుంచి బోర్డు అనుమతి లేకుండానే రూ.46 కోట్లను విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం నిబంధనలకు విరుద్ధమని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో పురపాలక శాఖ ఈ అంశంలో ఏసీబీ దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి లేఖ రాయడం, దానిని ఏసీబీకి అప్పగించడం తెలిసిందే. నాడు కేటీఆర్ ఆదేశాల మేరకే తాను ఆ నిధులు చెల్లించానని అప్పుడు హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్న అర్వింద్‌కుమార్ ప్రభుత్వానికి ఇదివరకే స్పష్టం చేశారు. కేటీఆర్‌పై కేసు నమోదు చేసి, విచారణ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి కావడంతో గత నెలలో ప్రభుత్వం అనుమతి కోరింది. దీనిపై న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ.. కేసు నమోదుచేసి విచారణ జరిపేందుకు అనుమతిచ్చినట్లు తెలిసింది.

# విద్యారంగంలో సంస్కరణలు తప్పవు

అమరావతి: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించడం లక్ష్యంగా సంస్కరణలు అమలుకావాలని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సంస్కరణలు ఇప్పుడు అమలుచేయలేకపోతే రాబోయే పదేళ్లలో విద్యావ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో ఉపాధ్యాయ సంఘాలతో ఆయన మొదటి సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యలోనే అనేక అంశాలపై దాదాపు నాలుగు గంటలపాటు వారితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఉన్నట్టుగా తమకు ఎలాంటి పరదాలు ఉండవని, సీఎం నుంచి ఎమ్మెల్యే వరకూ అందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు. సంస్కరణల అమలులో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే వాటిని వెనక్కి తీసుకుంటామని పేర్కొన్నారు. అపార్ ఐడీల రూపకల్పనలో ఇబ్బందులు తలెత్తితే పరిష్కరించామని చెప్పారు. ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతూ వస్తోందని, డ్రాపౌట్లు కూడా పెరుగుతున్నారని ఈ నేపథ్యంలో సంస్కరణలు అమలుచేయక తప్పదని స్పష్టం చేశారు. ఫలితాల విషయంలో ప్రైవేటు పాఠశాలలో పోటీపడాలని నిర్దేశించారు.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రాథమిక పాఠశాలలపై మరింత శ్రద్ధ అవసరమన్నారు. రాష్ట్రంలో 20 కంటే తక్కువ మంది విద్యార్థులున్న బడులు 30 శాతం ఉన్నాయని, 300 పాఠశాలల్లో జీరో అడ్మిషన్లు వచ్చాయని తెలిపారు. యువగళం పాదయాత్రలో జీవో 117 తన దృష్టికి వచ్చిందని, చిన్నపిల్లలు నాలుగైదు కిలోమీటర్ల దూరం వెళ్లడం కష్టమని, అందుకే ఆ జీవోను రద్దుచేసి ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నామని వివరించారు. టీచర్లపై యాప్‌ల భారం తగ్గించామని, ఇంకా అమలులో ఉన్న విద్యేతర యాప్‌లను కూడా తొలగించే ప్రయత్నం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఆంధ్రా మోడల్ విద్యా విధానం టీచర్లతోనే సాధ్యమని పేర్కొన్నారు.

# కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను తొలగించం

హైదరాబాద్: రెగ్యులర్ ఉద్యోగులను నియమించి నప్పటికీ, కాంట్రాక్టు ఏఎన్‌ఎంలను ఉద్యోగాల నుంచి తీసేయబోమని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని ఏఎన్‌ఎంలు కలిసి తమ సమస్యలు విన్నవించారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అయితే ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని మంత్రి తెలిపారు. ఏఎన్‌ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈ నెల 29న నిర్వహించనున్న పరీక్ష యథావిధిగా జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ పరీక్షకు హాజరయ్యే కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు 30 మార్కులు వెయిటేజీ ఇస్తున్నామని గుర్తుచేశారు. పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్‌ఎంలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం నోటిఫికేషన్‌లో ఇచ్చిన 1,931 పోస్టులకు అదనంగా మరో 323 పోస్టులను కలిపి, ఇదే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగం రానివారిని, చివరి వరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఏఎన్‌ఎంలు కోరగా, సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదు!

మోదీకి ఇంకా అర్థం కానట్లు ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏకపక్షంగా అధికారంలోకి వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చే ప్రక్రియను ప్రారంభించేదన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని లోక్‌సభలో రెండు రోజుల ప్రత్యేక చర్చ శుక్రవారం మొదలైంది. ఈ చర్చను కేంద్ర ప్రభుత్వం తరఫున రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. విపక్షాల తరఫున తొలుత ప్రియాంక గాంధీ ప్రసంగించారు. లోక్‌సభలో ప్రియాంక మొట్టమొదటి ప్రసంగం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమె బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. న్యాయానికి, ఐక్యతకు, భావ ప్రకటనా స్వేచ్ఛకు రాజ్యాంగమే రక్షా కవచమని పేర్కొన్నారు. ఈ రక్షా కవచాన్ని బద్దలు కొట్టడానికి పదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం చేయని ప్రయత్నమంటూ లేదన్నారు. బ్రిటిష్ వాళ్లు దేశ ప్రజలను ఎలా భయపెట్టాలని చూశారో.. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వ అలాగే చేస్తోందని చెప్పారు.

# జస్టిస్ చంద్రచూడ్‌పై మొయిత్రా విమర్శలు

న్యూఢిల్లీ: భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌ను లక్ష్యంగా చేసుకుని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా శుక్రవారం లోక్‌సభలో చేసిన విమర్శలు తీవ్ర కలకలం రేపాయి. అంతేగాక విమర్శించే గొంతుకలన్నింటినీ నొక్కేయడమే లక్ష్యంగా దేశంలో సర్వ వ్యవస్థలనూ మోదీ సర్కారు చెరబడుతోందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసే క్రమంలో ప్రత్యేక కోర్టు జడ్జి బి.హెచ్.లోయా మృతి అంశాన్ని ఆమె ప్రస్తావించడంతో సభలో దుమారం రేగింది. %లోయాది అత్యంత అకాల మరణమన్న మొయిత్రా వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చారు. "అత్యంత తీవ్ర ఆరోపణలివి. దీనిపై కచ్చితంగా తగిన రీతిలో పార్లమెంటరీ చర్యలుంటాయి. మొయిత్రా తప్పించుకోలేరు" అన్నారు. మొయిత్రా ప్రసంగ రికార్డులను స్పీకర్ ఓం బిర్లా పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. ఆమెపై మరోసారి అనర్హత వేటు తప్పదంటున్నారు. నోటుకు ప్రశ్నల ఆరోపణలపై గత లోక్‌సభలో మొయిత్రా సభ్యత్వం రద్దవడం తెలిసిందే. లోయా 2014లో రాజకీయంగా సొహ్రాబుద్దీన్ షేక్ హత్య కేసును విచారిస్తుండగా వివాదాస్పద రీతిలో మృతి చెందారు.

# మల్లాపూర్ పెద్ద చెరువులో యుద్ధ ట్యాంకర్ల ట్రయల్ రన్





**సంగారెడ్డి అర్బన్, డిసెంబర్ 13:** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ పెద్ద చెరువులో శుక్రవారం యుద్ధ ట్యాంకుల ట్రయల్ రన్ నిర్వహించారు. కంది మండలం ఏ వి ఎన్ హైదరాబాద్ కర్మాగారంలో వీటిని తయారు చేశారు. ఆయుధ కర్మాగారం అధికారులు, ఇండియన్ ఆర్మీ అధికారుల సమక్షంలో ట్రయల్ రన్ కొనసాగింది. నీటిలో తేలియాడుతూ పరుగులు తీయడం వాహనాల ప్రత్యేకత అని ఆయుధ కర్మాగారం చీఫ్ జనరల్ మేనేజర్ ప్రసాద్ తెలిపారు. తమ కర్మాగారం నుంచి ప్రతి సంవత్సరం 120 వాహనాలను ఇండియన్ ఆర్మీకి సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యమైన యుద్ధ ట్యాంకర్లను ఆర్మీకి అందజేస్తున్నామని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలి

## తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ




హైదరాబాద్ : ప్రభుత్వం ఎస్సీ ఏబీసీబీ వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణ రావు భవన్‌లో మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ శమీమ్ అక్తర్ కార్యాలయంలో జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ తరుపున వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల మేరకు వర్గీకరణ చేసి ఎస్సీ జాబితాలో ఉన్న59 కులాలతో పాటు వారికి జనాభా దామాషా ప్రకారం ఎవరికెంతో వారికి అంత వాటా ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ డిమాండ్ గత 30 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్నదన్నారు . ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన పేద కులాల ప్రజల స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ద్వారా అందాల్సిన ఫలాలు 59 కులాలకు సక్రమంగా అందడం లేదని 30 ఏళ్లుగా పోరాటం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. స్వాతంత్రం కన్నా ముందే నిజాం కాలంలో భాగ్యరెడ్డి వర్మ నాయకత్వంలో దళితుల అభ్యున్నతి కోసం జరిగిన కృషిలో కూడా ఎస్సీ జాబితాలో ఉన్న మాదిగ, ఉపకులాల ప్రజలకు అన్యాయమే జరిగిందని చెప్పారు. సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్ ఆధారంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారంతో 2011 జనాభా లెక్కల ఆధారంగానే కాకుండా2014, 2024 లో తీసిన జనాభా లెక్కల ఆధారంగా కోటాను పెంచి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణక చేసి న్యాయం చేయాలన్నారు. బూర్గుల నాగేందర్ మాదిగ వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

**కుల నిర్మూలన వేదిక (కేఎన్వీ) ఆధ్వర్యంలో ప్రత్యేక అభ్యర్థన**

ఎస్సీల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలతో పాటు 59 కులాలకు విద్య, ఉద్యోగ రంగంలో సక్రమంగా రిజర్వేషన్లు అందడం లేదని మాదిగ, మాలతో అత్యంత వెనుకబడిన పేద కులాల ప్రజలు ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ చేస్తూ గత 30 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పోరాడుతున్నదని కుల నిర్మూలన వేదిక (కేఎన్వీ) అధ్యక్షుడు పాపని నాగరాజు అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ వినతి పత్రం అందజేసిన ఆయన.. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారంతో జనాభా లెక్కల ఆధారంగా, కోటాను పెంచి, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణక చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మహోన్నత శిఖరం కేసీఆర్

**జన్మదినోత్సవం సందర్బంగా మాజీ సీఎం కెసిఆర్ ని కలిసిన రాష్ట్ర విద్యార్థి ఉద్యమకారులు: డా. నలమాస శ్రీకాంత్ గౌడ్**

**శంకర్‌పల్లి డిసెంబర్ 13:(డైలీ రిపోర్ట్):** తెలంగాణ రాష్ట్ర స్వప్నన్ని సాకారం చేసి, పదేండ్లు రాష్టాన్ని ప్రగతి పదం లో నడిపించిన ధీశాలి, బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ని ఎర్రవెల్లిలోని వారి నివాసంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు, విద్యార్థి ఉద్యమన్ని నడిపించిన ఉద్యమకారులు డా. నలమాస శ్రీకాంత్ గౌడ్, తన జన్మదినోత్సవం సందర్భంగా కెసిఆర్ ని కలిసి ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల ప్రగతిని పది నెలల్లో వెనక్కి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం చేస్తున్న తీరుని కెసిఆర్ అభినందిచరాని, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయం ఏది చేసిన మీరు స్పందించే తీరు యువతకి ఆదర్శం కావాలని పార్టీ తరపున అన్ని వేళల కాపాడుకుంటాం అని కెసిఆర్ భుజం తట్టారని, వారిచ్చిన ధైర్యం తో ఈ ప్రజా వ్యతిరేక పాలనను ప్రళద్రోలే వరకు అలుపెరగని పోరాటం చేస్తానని తెలియజేశారు.





# గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు



నిన్నటి రోజు కంది గ్రామంలో మండల కమిటీ మాదిగ మహిళా సమైక్య పెద్ద గీత మాదిగ రాష్ట్ర నాయకురాలులి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అలాగే కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగారెడ్డి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగల్లా బుచ్చేంద్ర మాదిగ %వీ్ౖరాా% మండల్ కమిటీ పూర్తిస్థాయిలో నిర్వహించడం జరిగింది అందరి అభిప్రాయాలు తెలుసుకొని మండల అధ్యక్షునిగా పెద్దపురం కృష్ణ మాదిగ ను ఎన్నుకోవడం జరిగింది ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరికి నా ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ మీకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారని మీ గౌరవాన్ని కాపాడు కుంటారని ఆశిస్తూ ఉద్యమానికి పూర్తిస్థాయిలో పనిచేస్తారని సమాజం పట్ల అవగాహన పెంచి ప్రజల మెప్పుపొంది వారికి అందుబాటులో ఉంటారని ఆశిస్తూ ఈ కమిటీ నిర్వహించడానికి సహకరించిన ఎం ఎస్ పి (%మీ్ౖరా%) సంగారెడ్డి మహిళా జిల్లా అధ్యక్షురాలు కుమ్మరి పల్లవి

**సీనియర్ నాయకులు పాండు మాదిగ**

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నా ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తూ జై మాదిగ జై మందకృష్ణ మాదిగ...లిMRPS%కంది మండల కమిటీలి మండల అధ్యక్షులు పెద్దాపురం కృష్ణ ఉపాధ్యక్షులు క్యాసారం హేమంత్ మాదిగ డప్పు ప్రశాంత్ మాదిగ ప్రధాన కార్యదర్శి పంపరి పోచయ్య మాదిగ కార్యదర్శి ముక్కగల్ల రమేష్ మాదిగ సంయుక్త కార్యదర్శి కాశీపురం దుర్గయ్య మాదిగ, అధికార ప్రతినిధి క్యాసారం రాజు మాదిగ ,ప్రచార కార్యదర్శి మాదా అశోక్ మాదిగ, సోషల్ మీడియా ఇన్చార్జి బక్కి బాలు మాదిగ, సంయుక్త కార్యదర్శి బూడిద సంజీవ, సలహాదారులు ఏర్పుల భాస్కర్ మాదిగ కె. అశోక్ మాదిగ మీ అందరికీ నా ఉద్యమ నమస్కారాలు ?? నీకు ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారని ఈ ఉద్యమాన్ని బలోపేతం చేస్తారని కోరుకుంటున్నాను జై మాదిగ జై మందకృష్ణ మాదిగ...??



# 27 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**సిద్ధిపేట , (డైలీ రిపోర్ట్) , డిసెంబర్ 13 :** సిద్ధిపేట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జోరుగా కొనసాగుతోంది. మునిపల్ అధికారులు , వార్డ్ అధికారులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళు తున్నారు. దరఖాస్తు దారుల వివరాలు , ఇంటి స్థలానికి సంబంధించిన పత్రాలు , పెంకుటిల్లు ఉన్న వారైతే కరెంట్ బిల్లు , ఇంటి పన్నుకు సంబంధించిన సేకరించి వెంటనే ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో అప్ లోడ్ చేస్తున్నారు. శుక్రవారం నాడు 27వ వార్డ్ లోని సాయివిద్యా నగర్ లో వార్డ్ అధికారి ఖలీల్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలీముద్దిన్ , దాస అంజలి , శిరీషల నేతృత్వంలో సర్వే నిర్వహించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారి వివరాలను సేకరించారు. దరఖాస్తు దారుల ఫోటోలు , అవసరమైన పత్రాలను సేకరించాచి వాటిని యాప్ లో అప్ లోడ్ చేశారు. సర్వే సజావుగా జరగడానికి కాంగ్రెస్ నాయకులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలీముద్దీన్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా సర్వే పూర్తి అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. నిరుపేదలకు ఇళ్లను అందేలా చూడాలన్న సీఎం ఆదేశాలను పాటిస్తున్నట్లు తెలిపారు. సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ ఆదేశాలతో ప్రతి రోజు సర్వేలో పాల్గొంతున్నట్లు ఆయన వివరించారు. ఈ సర్వేలో కాంగ్రెస్ నాయకులు రాజనరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలి: శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**శంకర్‌పల్లి డిసెంబర్ 13:(డైలీ రిపోర్ట్)::** ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన అప్లికేషన్స్ లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు అప్లై చేసుకున్న 3944 అర్హులను గుర్తించి మొబైల్ యాప్ ద్వారా ఎంట్రీ చేసుకోవాలని వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సమాచారం కొరకు మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ వీరకుమార్, బిల్ కలెక్టర్ సోహెల్ లను సంప్రదించాలన్నారు. పట్టణ ప్రజలు సంబంధిత అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించిన శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్



**శంకర్‌పల్లి డిసెంబర్ 13:(డైలీ రిపోర్ట్):** మున్సిపల్ పరిధి ప్రభుత్వ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలను శుక్రవారం శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సందర్శించారు. కమిషనర్ హాస్టల్ పరిసరాలను వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, ఆటస్థలాన్ని పరిశీలించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించి రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో రాణించాలని విద్యార్థులకు కమిషనర్ సూచించారు కమిషనర్ వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



4 తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ శనివారం 14-12-2024 తెలంగాణ జిల్లాలు




## అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి: ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి

**శంకర్‌పల్లి డిసెంబర్ 13:(డైలీరిపోర్ట్):** విద్యార్థులు చిన్నతనం నుండే తప్పనిసరిగా అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ విద్యార్థులకు డెమో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఇంజన్ పనిచేసే విధానం, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు.ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే 112 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందిస్తే, ఫైర్ ఇంజన్ అక్కడకు వచ్చి మంటలు ఆర్పడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇన్చార్జి అర్చన, ఉపాధ్యాయులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీలో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్

**కేంద్ర చట్టం, న్యాయ మంత్రిత్వ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ వెల్లడి**

**లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి**



**దిల్లీ/ ఏలూరు, డిసెంబరు 13: బీ(డైలీ రిపోర్ట్)'** గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌తో సహా, ముఖ్యంగా ఏలూరు జిల్లాలో దేశవ్యాప్తంగా ఎన్ని సివిల్, క్రిమినల్ కేసుల పెండింగ్‌లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల విభజన తర్వాత ఏర్పడిన జిల్లాల్లో కొత్త జిల్లా కోర్టులను ఏర్పాటు చేయడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని, న్యాయస్థానాలలో ఖాళీల సంఖ్య, వాటి భర్తీకి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో శుక్రవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర చట్టం, న్యాయ మంత్రిత్వ , పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో 8,99,895 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అందించిన సమాచారం ప్రకారం అక్టోబర్ 31 వరకు ఏలూరు జిల్లాలో 65,848 సివిల్, క్రిమినల్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని మంత్రి బదులిచ్చారు.కోర్టుల్లో హాళ్లు, రెసిడెన్షియల్ యూనిట్లు, న్యాయవాదుల హాళ్లు, టాయిలెట్ కాంప్లెక్స్‌లు, డిజిటల్ కంప్యూటర్ రూమ్ వంటి ఐదు విభాగాలకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని, 1993-94 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ. 272.2395 కోట్లు విడుదలయ్యాయని, ప్రస్తుతం ఏపీలో 648 కోర్టు హాళ్లు, 600 రెసిడెన్షియల్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని , అదనంగా 84 కోర్టు హాళ్లు, 16 రెసిడెన్షియల్ యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయని మంత్రి తెలిపారు.న్యాయస్థానాల్లో మౌలిక వస్తువుల కల్పనకు కేంద్ర ప్రాయోజిత పథకం (CSS) ప్రారంభించినప్పటి నుండి 11571.57 కోట్లు విడుదల చేసినట్లు, కోర్టు హాళ్ల సంఖ్య 30.06.2014 నాటికి 15,818 నుండి 31.10.2024 నాటికి 23,590కి పెరిగిందని, 30.06.2014 నాటికి 10,211 నుండి ఈ పథకం కింద 202.10 నాటికి 21,076కి పెరిగిందని మంత్రి బదులిచ్చారు.న్యాయ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), బ్లాక్ చైన్ మొదలైన తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందుపరచాలని భావిస్తున్నామని మంత్రి లిఖితపరంగా తెలిపారు.సుప్రీంకోర్టులో 64 మంది న్యాయమూర్తులు, హైకోర్టులలో 999 మంది కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారని, 767 మంది అదనపు న్యాయమూర్తులు పర్మినెంట్ అయ్యారని, 2014 మేలో 906గా ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య ఇప్పటి వరకు 1122కు పెరిగిందని, జిల్లా, సబార్డినేట్ కోర్టులలో ఖాళీల భర్తీ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు, హైకోర్టుల పరిధిలోకి వస్తుందని మంత్రి ప్రకటించారు.

2015 ఏప్రిల్‌లో జరిగిన ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో ఆమోదించిన తీర్మానం ప్రకారం ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న కేసులను క్లియర్ చేయడానికి మొత్తం 25 హైకోర్టులు, జిల్లా కోర్టుల పరిధిలో కమిటీలను ఏర్పాటు చేశారని, పద్నాలుగో ఫైనాన్స్ కమిషన్ ఆధ్వర్యంలో క్రూరమైన నేరాల కేసులను పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్లు, మహిళలు, పిల్లలు మొదలైన కేసులను 862 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు విచారణ కోసం పనిచేస్తున్నాయని, ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధించిన క్రిమినల్ కేసులను వేగంగా ఛేదించడానికి పది ప్రత్యేక న్యాయస్థానాలు, తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పనిచేస్తున్నాయని, అత్యాచారం, పోక్సో చట్టం పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడం కోసం దేశవ్యాప్తంగా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులకు (%ఖీూజ%) కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని మంత్రి సమాధానం ఇచ్చారు.


30.09.2024 నాటికి 408 ప్రత్యేక %ూాజూా (జూాజూా%) కోర్టులతో సహా 750 %ఖీూజ%లు దేశవ్యాప్తంగా 2,81,000 కంటే ఎక్కువ కేసులను పరిష్కరించినట్లు, కోర్టులలో పెండింగ్ కేసులు తగ్గించడానికి ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ సవరణ చట్టం, 2018, వాణిజ్య న్యాయస్థానాల (సవరణ) చట్టం, 2018, వంటి చట్టాలను సవరించిందని, గత నాలుగు ఏళ్లలో జాతీయ లోక్ అదాలత్‌లో 21,73,26,129 కేసులు పరిష్కారం అయ్యాయని మంత్రి తెలిపారు.

# 15 రోజుల ముందే అనుమతి తీసుకోవాలి



## న్యూ ఇయర్ వేడుకల నిర్వాహకులకు కమిషనర్ సూచనలు

హైదరాబాద్: కొత్త సంవత్సరం సందర్భంగా ఈ నెల 31న రాత్రి అర్ధరాత్రి ఒంటి గంట వరకు ప్రత్యేక ఈవెంట్స్ నిర్వహించే 3 నక్షత్రాల హోటళ్లు, బార్లు, క్లబ్బులు, పబ్‌లు తప్పని సరిగా 15 రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. ఈవెంట్ నిర్వహించే ప్రాంతాల్లో తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ(మెజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2013 కింద తప్పని సరిగా ఎంట్రీ, ఎగ్జిట్‌తో పాటు ప్రాంగణమంతా కవరయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని. తగిన సంఖ్యలో సెక్యూరిటీ సిబ్బందిని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సరైన ఏర్పాట్లు చేసుకోవాలని, అశ్లీలతకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఔట్‌డోర్‌లో ఉండే సౌండ్ సిస్టమ్స్ రాత్రి 10 గంటలకల్లా బంద్ చేయాలని, ఇండోర్‌లో ఒంటి గంట వరకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. సామర్థ్యానికి మించి టిక్కెట్లు జారీ చేయడం వల్ల పలు రకాల ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్యలు కూడా తలెత్తుతాయన్నారు. ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ వాడకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు పార్కింగ్, ఇతర ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల మేరకు నిర్ణీత సమయం వరకే మద్యం ఉపయోగించాలని, ఈవెంట్‌కు వచ్చే కస్టమర్లు తిరిగి వెళ్లే సమయంలో డ్రైవర్లు, క్యాబ్స్ అందుబాటులో ఉంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కస్టమర్లను దూరంగా ఉంచాలన్నారు. ఆ రోజు రాత్రి విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని సీపీ తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆదేశాల మేరకు ఫైర్ వర్క్స్‌ను ఉపయోగించరాదని సూచించారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి డిసెంబర్ 13:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మార్గశిర మాసం త్రయోదశిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నందీశ్వరునికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, కమిటీ సభ్యులు ఉన్నారు.

## ధాన్యం దారి మళ్లితే ఉపేక్షించం.. రైస్ మిల్లర్లకు డీఎస్ చౌహాన్ వార్నింగ్



హైదరాబాద్: ధాన్యం దారి మళ్లితే ఉపేక్షించేది లేదని.. చర్యలు కఠినంగా ఉంటాయంటూ పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ చౌహాన్ వార్నింగ్ ఇచ్చారు. రైస్ మిల్లర్ల వద్దకు చేరిన ధాన్యం నిల్వలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజులలోనే 11 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, పలువురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలులో సర్కార్ పారదర్శకంగా వ్యహరిస్తుందని తెలిపారు.ధాన్యం దారి మళ్లింపునకు అవకాశం ఉండబోదని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌తోపాటు ఆయా జిల్లాల అసోసియేషన్లు ప్రభుత్వానికి ఇప్పటికే హామీ ఇచ్చాయన్నారు. కొందరు రైస్ మిల్లర్లు మాత్రం అవకతవకలకు పాల్పడుతూ దారి మళ్లిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లర్లు ఉత్తమ పనితీరు కనబరుస్తున్నారని చెప్పారు.

## గుండెపోటుతో 9వ తరగతి విద్యార్థిని మృతి

భూదాన్‌పోచంపల్లి: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో గుండెపోటు తో 9వ తరగతి విద్యార్థిని మృతి చెందింది. మృతురాలి సోదరుడు తెలిపిన వివరాల మేరకు.. గ్యార స్వామి, యాదమ్మ దంపతుల కుమార్తె నవ్య (16) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కాగా మంగళవారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన కావ్య జ్వరంతో అస్వస్థతకు గురికాగా తల్లిదండ్రులు అదే రోజు రాత్రి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించగా తగ్గింది. బుధవారం సాయంత్రం తిరిగి జ్వరం రావడంతో బీబీనగర్‌లోని ఓ ఆసుపత్రిలో చూపించారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707